ప్రణాళికలతో అభివృద్ధికి నాంది

ఏలూరు, డిసెంబర్ 3 (తెలుగుప్రభ): బృహత్తర ప్రణాళికలతో ఆదర్శవంతమైన అభివృద్ధికి నాంది పలికామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ఇదేక్రమంలో అవసరమైన ప్రాంతాల్లో ప్రాధాన్యతాక్రమంలో ఆ ప్రణాళికల్ని సమర్థవంతంగా అమలు చేస్తూ వస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇవేమి పట్టని వైసిపి నాయకులు కేవలం విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, గత ఐదేళ్ళలో విధ్వంసం సృష్టించిన వారికి అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కే లేదని మండిపడ్డారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో చేపట్టాల్సిన రహదారుల అభివృద్ధిపై ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తొలినుండి ప్రత్యేక ప్రాధాన్యత చూపుతూ వచ్చారు. అవసరమైతే సంబంధిత శాఖా మంత్రి దృష్టికే నేరుగా రహదారుల సమస్యలను దఫదఫాలుగా తీసుకెళ్తూ వచ్చిన ఆయన, ఆ దిశగా సక్సెస్ అవుతూ వచ్చారు. ఇదేక్రమంలో ఇటీవల జరిగిన డిఆర్సీ మీటింగ్‌లో సైతం రహదారుల నిర్మాణ అంశాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా ఏలూరు వంగాయగూడెం నుండి పెదపాడు వెళ్ళే ప్రధాన మార్గం గుంతలమయంగా ఉందని, పెదపాడు వైపు నుండి కాకుండా ఏలూరు వైపు నుండి రహదారి నిర్మాణం చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఆ దిశగా విజయం సాధించిన ఆయన,,, బుధవారం అక్కడ జరుగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించారు. వంగాయగూడెం సెంటర్ నుండి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ సరిహద్దు వరకు దాదాపుగా 2.3 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేయాల్సి ఉంది. అందులో 1.6కిలో మీటర్లు బిటి రోడ్డు, మిగిలిన 7వందల మీటర్లు సిమ్మెంట్ రహదారి నిర్మించేలా అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్లకు ఆయన సూచనలు చేశారు. దీంతో 3కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈక్రమంలో వంగాయగూడెం నుండి జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన నాణ్యతా ప్రమాణాలతో రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి నియోజకవర్గాన్ని కలుపుతూ ఉన్న అన్ని రహదారులను నిర్మించామన్నారు. అలాగే ప్రాధాన్యతా క్రమంలో అంతర్గత రహదారుల నిర్మాణాలను పూర్తిచేస్తూ వస్తున్నామన్నారు. ఇవేమీ పట్టని వైసిపి నాయకులు విమర్శలు చేస్తూనే ఉన్నారని, గతంలో ఇక్కడి గుంతల్లో టీ తాగిన వారు,,, ఇప్పుడు నిర్మిస్తోన్న రోడ్డుపై దొర్లుతారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అర్థంపర్థంలేని విమర్శలను కట్టిపెట్టి, హుందాగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. రానున్న రోజుల్లో కోట్లాది రూపాయల నిధులతో ఏలూరు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఆయన వెంట రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, హుడా చైర్మన్ పెద్దబోయిన శివప్రసాద్,ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, చోడే వెంకటరత్నం, నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు,క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, డివిజన్ ఇంచార్జ్ గరికిముక్కు ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దాడ రమణ, నందారపు రాధా, లలిత,వర్క్ ఇన్స్‌పెక్టర్ వలీ, డిఈ శ్రీకర్, ఈఈ కిషోర్ బాబు జి, ఏఈఈ శేషు కుమార్, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు అమరావతి అశోక్ ఉన్నారు.

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

ఏలూరు, డిసెంబర్ 3 (తెలుగుప్రభ): పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో రైతన్న మీకోసం వర్క్ షాప్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనతో రైతులకు అవగాహన కలిగించడం రైతన్న మీకోసం. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మరింత విస్తీర్ణంలో ప్రకృతి సాగుచేసేలా రైతులలో అవగాహన పెంచాలని వ్యవసాయాధికారులు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పొలంపిలుస్తోంది, పొలంబడి కార్యక్రమాలు నిర్వహించి సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించడమే కాక అన్నదాత సుఖీభవ పథకం కింద రెండు విడతలలో లక్షా 60 వేల 968 మంది రైతులకు 213. 31 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. సాగులో యాంత్రీకరణను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, జిల్లాలో 60 డ్రోన్లను రైతులకు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు. పాడి రైతులకు అండ వంటి పంచ సూత్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, వాటిని ప్రతీ రైతు వినియోగించుకునే విధానాలపై రైతుల ఇంటివద్దకు వెళ్లి ప్రతీ రైతుకు వ్యవసాయ, అనుబంధాల రంగాల సిబ్బంది 15 రోజులపాటు తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులతో పాటు అధికారులు తిలగించారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపిడిఓ, ఏ డిఏ అనిల కుమారి, ఎంఏఓ షేక్ ఇమామిఖాసిమ్, ఏరువాక కేంద్రం ఏలూరు శాస్త్రవేత్త ఎన్ నాగేంద్రబాబు, పెద్దపాడు మండల నాయకులు రవి, గుప్తా అనిల్, వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల అధికారులు, పాల్గొన్నారు.

శబరిమల యాత్రికులకు అల్పాహారం

నక్కపల్లి, పాయకరావుపేట, నవంబర్ 3 (తెలుగుప్రభ) :అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు అయ్యప్ప పీఠం స్వాములు శ్రీకాకుళం నుండి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి కాలినడకన దివ్యయాత్ర సాగిస్తున్న స్వాములకు అల్పాహారంతో పాటు తాంబూలంగా ఫలహారాన్ని అందజేయడం ద్వారా చినదొడ్డిగల్లు అయ్యప్పలుతమ ఉదారత్వాన్ని చాటుకున్నారు.వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన దాతృత్వ సేవా కార్యక్రమంలో చిన్న దొడ్డిగలు అయ్యప్పపీఠం స్వాములుకాలినడకన శబరిమల యాత్రకు పాదయాత్ర సాగిస్తున్న 15 మంది స్వాములకు ప్రత్యేకంగా అల్పాహారం అందజేశారు. ఆ తర్వాత స్వాములకు తాంబూలంగా ఫలహారం అందజేశారు. గ్రామంలోని స్వామి అయ్యప్ప పీఠం దీక్షాపరులు గత మూడేళ్లుగా ఇదే మాదిరి సేవా కార్యక్రమాలను సాంప్రదాయంగా నిర్వహిస్తున్నారు. పవిత్ర శబరిమల అయ్యప్ప ఆలయానికి పాదయాత్ర సాగిస్తున్న ఎందరో యాత్రికులకు అల్పాహారాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం పట్ల చినదొడ్డిగల్లు శ్రీ స్వామి అయ్యప్ప పీఠం స్వాములను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి దాడిశెట్టి ఈశ్వరరావు,తోట సత్తిబాబు, లక్ష్మణరావు,బాబ్జి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

'రైతన్నా..మీకోసం'లో ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు, డిసెంబర్ 3 (తెలుగుప్రభ): రైతన్నలకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా...మీకోసం' కార్యక్రమాన్ని పెదవేగి మండ లం విజయరాయిలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతన్న మీకోసం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను రైతులకు, స్థానిక ఉద్యానవన విద్యార్థులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయ ంగా అందజేసి రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవడం కోసం రైతు లు చేపట్టవలసిన నూతన మార్పులను సైతం వివరించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని గిట్టుబాటుగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పంచ సూత్రాలను అమలు చేస్తుందని, వీటిపై ఇప్పటికే గ్రామస్థాయిలో రైతులకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే సాంప్రదాయ వ్యవసాయంతో పాటు ఆదాయాన్నిచ్చే అంతర్ పంటలను సైతం రైతులు సాగు చేస్తూ రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని సైతం వ్యవసాయ రంగంలో ఉపయోగించుకోవాలని, ఆయిల్ పామ్ , కోకో వంటి వాణిజ్య పంటలను సైతం రైతులు సాగు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, వ్యవసాయంలో డ్రోణు వంటి పరికరాల సేవలను సైతం రైతులు ఉపయోగించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన రైతుల బిడ్డలు వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన దిశగా అడుగు ముందుకు వేయాలని తెలిపారు ఈనాడు రైతులకు ఎంతో లాభసాటిగా మారిన ఆయిల్ ఫామ్ సాగును తొలిసారిగా రాష్ట్రానికి తీసుకువచ్చి, రాష్ట్రంలోనే తొలి మొక్కను మన పెదవేగి మండలంలో నాటి ఈనాటి ఆయిల్ సాగు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన మహనీయుడు నందమూరి తారక రామారావని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌కు తార్కాణమే ఆనాడు విదేశాల్లో ఉన్న డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టడమని అన్నారు. దెందులూరు నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ విస్తీర్ణాన్ని మరింతగా పెంచేందుకు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని విధాల అండగా నిలుస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ యూత్ ప్రెసిడెంట్‌గా దుంబరి శ్యామ్



అనంతగిరి, డిసెంబర్ 3 (తెలుగుప్రభ): అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ యూత్ ప్రెసిడెంట్ గా దుంబరి శ్యామ్ కుమార్ ను అరుకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ దొన్నుదొర నియమించారు. బుధవారం అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీలో అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమానికి హాజరైన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ సియ్యారి దొన్నుదొరకు శ్యాం కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇన్చార్జి మాట్లాడుతూ పార్టీలు కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు సమోచిత స్థానం ఉంటుందని ఆయన చెప్పారు. అనంతరం అనంతగిరి మండల యూత్ ప్రెసిడెంట్‌గా నియమితులైన శ్యామ్ మాట్లాడుతూ పార్టీ తన మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ అభ్యర్థులను గెలిపించుకుని పార్టీ గౌరవనీ నిలబెడుతామని తెలియజేశారు.

బ్యాంకింగ్ రంగంలో సమాఖ్యతత్వం పెంపుదల అవసరం

ఆల్ ఇండియా యూకో బ్యాంక్ దివ్యాంగజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.శ్రీను

హైదరాబాద్, డిసెంబర్ 3 (తెలుగుప్రభ): ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బ్యాంకులలో పనిచేస్తున్న దివ్యాంగ ఉద్యోగులకు పూర్తి స్థాయి సమాన అవకాశాలు, యాక్సెస్‌బిలిటీ, కల్పించేందుకు చర్యలు వేగవంతం చేయాలంటూ ఆల్ ఇండియా యూకో బ్యాంక్ దివ్యాంగజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం సంస్థ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దివ్యాంగుల సాధికారత విభాగం అమలు చేస్తున్న యాక్సెసిబుల్ ఇండియా క్యాంపెయిన్ లక్ష్యాలైన భౌతిక, రవాణా, డిజిటల్ వాతావరణాల్లో అందుబాటులో పెంపుదల క్షేత్రస్థాయిలో సరిగా అమలు కావడంలేదన్నారు. బ్యాంకింగ్ రంగంలో దివ్యాంగ ఉద్యోగులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందుబాటులో లేని శాఖలు, ఏటీఎంలు, వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లు, శిక్షణ లోపం, మూస ధోరణులు, కెరీర్ వృద్ధి అవకాశాల లోటు వంటి అంశాలు ప్రధానంగా సవాళ్లుగా మారయన్నారు.ఈ సమస్యలకు పరిష్కారంగా యాక్సెస్‌బిలిటీ ఆడిట్లు, రిట్రోఫిట్టింగ్, సిబ్బందికి దివ్యాంగ అవగాహన శిక్షణ, సమాన నియామక విధానాలు, మెంటర్‌షిప్ కార్యక్రమాలు, సహాయక సాంకేతికతలు, పనివిధానాలు, అందుబాటులో ఉన్న రవాణా సదుపాయాలను అమలు చేయాలని కోరారు. "వికారంతో సంబంధం లేకుండా ప్రతి ఉద్యోగి సంస్థకు విలువైన ఆస్తిగా పరిగణించాలని సూచించారు. సమానత్వం, సమాఖ్యత్వం పెంపొందితేనే నిజమైన అభివృద్ధి" అని స్పష్టం చేశారు. ఈ విధానాలను అమలు చేసి ఇతర బ్యాంకులు, సంస్థలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని వెల్లడించారు. 3న అంతర్జాతీయ దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారని, దివ్యాంగుల హక్కులు, సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి మా సంఘం వివిధ సెమినార్లను నిర్వ హిస్తుందని, 2016 పీడబ్ల్యూడీ చట్టంలో సూచించిన హక్కులు, సమానత్వం గురించి అవగాహన కల్పిస్తుందని దీనికి తమ సహాయ సహకారాలు ఉండాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

RELIGARE HOME LOANS

రిలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: మొదటి అంతస్తు, ఆఫీస్ నెం. 101. 2ఇ/23, యూనిటేచ్‌నాస్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ 110055. ఇండియా, కార్పొరేట్ కార్యాలయం: 8వ అంతస్తు, మాక్స్ హౌస్, బ్లాక్ ఎ, దా. ఝా మార్గ్, ఒఖ్లా ఫేజ్ 3, ఒఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ 110020. ఇండియా. ఫోన్: +91-11-4739 2500. CIN No: U74899DL1993PLC054259

ఇ-వేలం / అమ్మకం ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద మెస్సర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (దీని మందు సెక్యూర్డ్ క్రెడిటర్/అథరైజ్‌డ్ ఆఫీసర్ గా రిఫర్ చేయబడును)కు తనవద్ద పెట్టిన స్థిరాస్తులను ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు నిర్ణయించినారు. SARFAESI యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి ద్వారా పత్రికలో తెలిపిన తేదీకు నుండి 60 రోజులు లోగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రుణ బకాయి మొత్తములు ఈ క్రింది తెలిపిన రుణగ్రహీత చెల్లించులో విఫలమైనారు.

కావున SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) నిబంధనల క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1) నిబంధనల క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది పత్రికలో తెలిపిన తనఖా ఆస్తులను అధీకృత అధికారి ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్వాధీనం చేసుకోవడమైనది.

అనంతరం కూడా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన పైన తెలిపిన రుణ బకాయిల మొత్తమును రుణగ్రహీత చెల్లించులో విఫలమైనందున ఈ క్రింది తెలిపిన నియమ నిబంధనలు అనుసరించి బిడ్డాదారుల కొనుగోలు దారుల నుండి ఈ దిగువ తెలిపిన ఆస్తులు కొనుక్కు బిడ్డు సమాన వేలం ఆహ్వానించు విధానం ద్వారా "ఎక్కడ ఎలా ఉందో", "ఎది ఎలా ఉందో" మరియు "ఎదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన షెడ్యూల్డ్ ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి అమ్మటకు నిర్ణయించినారు.

రుణగ్రహీత(లు) పేరు & చిరునామా	నోటీస్ తేది మరియు స్వాధీనత తేది	రిజర్వు ధర	ఇఎంది
1. సాధు వెంకట శ్రీధర్ తండ్రి వెంకట సుబ్బారావు మరియు వనంధర ఎం. తండ్రి రావు మల్లికార్జున మాతేటి ఇద్దరూ నివాసం: డి.నం 1-4-74/3 ఎఫ్ అరవింద డిగ్రీ. వీధి విద్యాధరపురం విజయవాడ అర్బన్ కామకోటినగర్ కృష్ణా విజయవాడ ఆంధ్రప్రదేశ్-520012 వద్ద కూడా: డి.నెం. 1-4-74/34, అరవింద రావు రోడ్, విద్యాధరపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012 సెక్యూర్డ్ రుణం (రూ.లలో మొత్తం):- రూ.14,68,273.53 (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై మూడు మరియు పైసలు యాభై మూడు మాత్రమే) 18.11.2022 నాటికి భవిష్యత్ వడ్డీ & ఖర్చులు	SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీస్ తేది 21.11.2022 మరియు SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) నిబంధనల క్రింద అధీకృత అధికారి ద్వారా తేది 27.02.2024 న నిర్వాణాత్మక / భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.	రూ. 19,00,000/-	రూ. 1,90,000/-

ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి, ఎన్ఎస్ఎస్ కాలనీ, బ్లాక్ నెం. 3-19 దగ్గర, సాయి ఎన్క్లేవ్‌లో అపార్ట్ నెం. 89/1లో మొత్తం 940 చ.గ.లు తత్ఫలితమైన 746.60 చ.అ.ల విస్తీర్ణంలో 21 చ.అ.ల పార్కింగ్ ఏరియా, కామన్ ఏరియాతో కలుపుకుని 149 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 306 యూనిట్కి. నిర్మితాలు: ఉత్తరం: స్కైలైరోస్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కామన్ కారిడార్ & లిఫ్ట్, పడమర: ఖాళీ ప్రదేశం.

ఆస్తి తనిఖీ : 23.12.2025న ఉ. 11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల వరకు

బిడ్ దాఖలుకు చివరి తేది : 24.12.2025న సా. 5.00 గం.ల వరకు

ఇ-వేలం తేది : 26.12.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 1.00 గం. మధ్య ప్రతి 5 నిమిషాల అదనపిడత పొడిగింపుతో

వేలం యొక్క నియమ నిబంధనలు: 1) పైన తెల్పిన ఆస్తి యొక్క పూర్తి వివరణ అధీకృత అధికారి వద్ద లభించును. అధీకృత అధికారి ద్వారా నిర్ధరించిన తేది మరియు సమయం తరువాత నిరసన అస్తులను / దాక్యుమెంట్లను తనిఖీ చేసుకోవచ్చును. 2) నిరసన ఇ-వేలంను మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.68, గుర్గావ్, హర్యానా, పిన్‌కోడ్ 122003 ద్వారా ఆన్‌లైన్ పై నిర్వహించబడును. 3) ఇ-వేలంలో పాల్గొనుటకు పూర్తగా బిడ్డాదారు బిడ్డర్ పోర్టల్ www.bankeauctions.com పద్ద వారి పేర్లు ఇ-మెయిల్ ఐడి నమోదు చేసి మరియు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. 4) బిడ్డాదారు బిడ్డు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఇ-వేలపు ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. (గంధ్రదారుని వృత్తి) శ్రీ రవతి కృష్ణ, మొబైల్ నెం. +91 9948182222, Delhi@c1india.com or Support@bankeauctions.com (హెల్ప్‌లైన్ నెం. 7291981124, 25, 26). 5) రూపాయి రొమ్ము (ఇండియన్ ఎక్సైజ్‌కు చెందిన ద్వారా RTGS/NEFT ఫండ్ ట్రాన్స్‌ఫరర్ కలిగిన బ్యాంక్ నెం. 152802000004837, బ్యాంక్ పేరు: ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, ప్రయోజనదారి పేరు: రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, IFSC Code FDRL0001528 ద్వారా డిపాజిట్ చేయవలెను. ధరావత్తును నెట్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా స్వీకరించబడును గమనించగలరు. 6) రూపాయి రేట్ మరియు / లేదా రుణపు ధరను తక్కువ గా బిడ్డును ఆమోదించుటకు. బిడ్డు బహిర్గత రాయితీ రూ. 5000/- రూపాయి గుణకాలతో పాటు తరువాత బిడ్డును పెంచుకోవచ్చును. 7) విజేత బిడ్డర్ బిడ్ మొత్తంలో 25%ను (ఆమోదించి కలుపుకుని) అదే రోజు "మెస్సర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్" పేరున రీటైన్ పద్ద చెల్లించాలి లేనట్లయితే ఎలాంటి నోటీసు లేకుండా వారి ద్వారా డిపాజిట్ చేయవలెను మరియు బ్యాలెన్స్ మొత్తమును సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఆలాగు తేదీకి లోపల 15 రోజులు లోగా విజేత బిడ్డర్ చెల్లించవలెను. అట్టి రుణపుడు అదేవిధంగా అమ్మకం రద్దు అస్తి గల బిడ్డును ఎలుచుంటి వడ్డీ చెల్లించును. అమ్మకం రద్దులో 25% లేదా ఇఎంది డిపాజిట్ చేసిన తరువాత, ఎవైనా కారణములతో విజేత బిడ్డర్ అమ్మకం నిలుపరించినట్లయితే లేదా చెల్లించనట్లయితే ఎవైనా విధంగానే "అథొరైజ్‌డ్‌ఆఫీసర్" ద్వారా అస్తి రద్దు చేయబడును. 8) అమ్మకపు సర్టిఫికెట్ యొక్క రిజిస్ట్రేషన్ కొరకు చట్టబద్ధ బకాయిలు / పన్నులు / చిల్లర మొంగు వాటితో కలుపుకుని మునిసిపల్ అథారిటీస్‌కు లేదా ఎవైనా ఇతర అథారిటీలకు మరియు స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొంగు వాటి కొరకు చెల్లించవలసిన మీజాలు, అస్తి స్వయమాలను విజేత బిడ్డర్ భరించవలెను. 9) ఏదేని చెల్లించవలసిన ఇతర బకాయిలు అనగా రేట్/ చిల్లర బకాయిలు/ అస్తి పన్ను లేదా ఇతర చార్జీలు లేదా అస్తికి సంబంధించి అమలులో గల ఏదేని ఇతర చట్టం క్రింద ఏదేని అథారిటీ నుండి ఏదేని అమలవి (ఎసెంటి పొందుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలుచుంటి భాధ్యత మాత్రంగా. 10) అస్తిని ఏదేని ఇతర బకాయిలు, రాదలసినవి, పన్నులు, వ్యాట్, టిటిఎస్, జిఎస్‌టి, ఛార్జీలను చట్టబద్ధ లేదా ఇతర విధములైన స్థానిచుడ్యూటీ /అస్తి అమ్మకంపై రిజిస్ట్రేషన్ డ్యూటీలతో కలుపుకుని కొనుగోలుదారే భరించవలెను. 11) బిడ్ దాఖలుకు పూర్వపు అస్తికి సంబంధించిన బ్రోచర్, వివరణం గురించి మరియు అస్తిపై చార్జీలు, రుణములు / చట్టబద్ధమైన బకాయిలు సంబంధించి బిడ్డర్ వారంతట వారే క్షుణ్ణంగా పరిశీలించుకుని తృప్తి పొందవలసినదిగా కోరబడ్డారు. అస్తిపై చార్జీలు, రుణములకు సంబంధించి ఎలుచుంటి విధమైన క్లుప్తంలను మీగా వారి సంబంధించి 2.5 సార్లు ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేసిన తరువాత అమలుకలిగును. 12) ఎలుచుంటి మందస్తు సోదిను లేకుండా అమ్మకం యొక్క నిబంధనలలో ఏదేని సవరణలు లేదా ఎలుచుంటి కారణం తెలుపకుండా అమ్మకం వాయిదా / రద్దు లేదా అస్తి అవుక / బిడ్డు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. 13) "అథొరైజ్‌డ్‌ఆఫీసర్" వి తెలిసిన సమాచారం మరియు విశ్వాసంగల మేరకు "అథొరైజ్‌డ్‌ఆఫీసర్" మేరకే అమ్మకాలన్నవి నేరుగా తెలియలేదు. కావున అస్తికి గల చార్జీలు వారి శక్తి మేరకు అస్తులపై సంతృప్తి అర్థయుగల చేసుకోవలెను. పైన తెల్పిన అస్తుల యొక్క ఫిటెనెస్/ బ్రౌజిటెస్ సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ ఎలుచుంటి వారిని ఇవ్వరు లేదా ఎలుచుంటి వివరములు తావు లేదు.

ఏదేని ఇతర సమాచారం కొరకు పైన తెల్పిన చిరునామాలో గల సంప్రదించండి : 18001039711 / 18602664111 / 18003099711, ఇ-మెయిల్ : customerservice@religare.com ను సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) & 9(1) క్రింద ఐది చట్టబద్ధ 15 రోజుల నోటీసు

వేలమునకు పూర్వపు పైన తెల్పిన బకాయి మొత్తంతో పాటు వేలి వరకు వడ్డీ మరియు అనుసంగిత ఖ